RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | మంగళవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 208 | జులై 15, 2025 | వెల : రూ.3-00



యావత్ భారత దేశానికే తెలంగాణ రోల్ మోడల్

3లో..

# సీఎంపైన అనుమానం!

- తీన్మార్ మల్లన్నను అరెస్టు చేయకుంటే..
- ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

ఒక మహిళ ప్రశ్నిస్తే తట్టుకోలేరని, తీన్మార్ మల్లన్నను అరెస్టు చేయాలని సీఎంను డిమాండ్ చేస్తున్నట్లు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత తెలిపారు. మల్లన్నను అరెస్టు చేయకుంటే సీఎం రేవంత్‌రెడ్డిని కూడా అనుమానించాల్సి వస్తుందని, మల్లన్న చేసిన వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్‌ను కలుస్తానని వెల్లడించారు. సోమవారం మీడియాతో ఆమె మాట్లాడారు. తీన్మార్ మల్లన్న తనపై దారుణంగా మాట్లాడారని పేర్కొన్నారు. తెలంగాణలో మహిళలకు ప్రత్యేక గౌరవం ఉందని, బోనం ఎత్తుకున్న ఆడపిల్లలను అమ్మవారి మాదిరి చూస్తారని చెప్పారు. తీన్మార్ మల్లన్నను తాను ఒక్కసారి కూడా విమర్శించలేదని, తీన్మార్ మల్లన్న ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే సహించబోమని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంగా మాట్లాడేందుకు వస్తే కాల్పులు జరుపుతారా? అని ప్రశ్నించారు.

**- మల్లన్నను సస్పెండ్ చేయాలి**

మల్లన్నపై మండలి ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశామని, విచక్షణాధికారాలు ఉపయోగించి మల్లన్నను మండలి ఛైర్మన్ సస్పెండ్ చేయాలని కవిత కోరారు. కాల్పులు జరపాలని గన్‌మెన్‌కు తీన్మార్ మల్లన్న ఆదేశాలు ఇచ్చారని, కాల్పుల ఘటనపై విచారణ చేయాలని డీజీపీని డిమాండ్ చేసినట్లు ఆమె కోరారు.

**- పోలీసుల అదుపులో జాగృతి నేతలు**

పోలీసులు పలువురు జాగృతి నేతలను అదుపులోకి తీసుకున్నారు. అందులో ముఖ్యంగా తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేసిన యాదాద్రి జిల్లా జాగృతి అధ్యక్షుడు సుజిత్‌రావు పోలీసుల అదుపులో ఉన్నాడు. ఓయూ జాగృతి అధ్యక్షుడిని మేడిపల్లి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



# బీసీ ఉద్యమం ఆగదు

- కవిత సభ్యత్వం రద్దు చేయాలి - ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న




**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి:**

హత్యాయత్నాలతో బీసీ ఉద్యమం ఆగదని, ఇలాంటి దాడులకు భయపడబోమని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం చేశారు. కవితకు ఉనికి కావాలంటే కేసీఆర్‌ను అడగొచ్చని, ఉనికి కోసం బీసీ నాయకత్వంపై దాడి చేస్తే ఊరుకోబోమని తీన్మార్ మల్లన్న హెచ్చరించారు. కేసీఆర్, కేటీఆర్‌పై ఉన్న ఫ్రస్టేషన్ కవిత తమపై చూపిస్తామంటే కుదరదని, సహచర ఎమ్మెల్సీపై దాడి చేసిన కవిత సభ్యత్వం రద్దు చేయాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న డిమాండ్ చేశారు. క్యూ న్యూస్ కార్యాలయంపై దాడి ఘటనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఫిర్యాదు ఆధారంగా జాగృతి నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. సోమవారం మల్లన్న మీడియాతో మాట్లాడారు. తమ గన్‌మెన్ చేతిలో గన్ తీసుకుని తనపై దాడి చేశారని, చేతికి కూడా గాయమైనట్లు చెప్పారు. తమపై దాడి చేయించిన వారు భవిష్యత్‌లో రాజకీయంగా సమాధి అవుతారని పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్నపై హత్యాయత్నం చేసేందుకు కల్వకుంట్ల కవిత కుటుంబం తెగబడిందని, కవిత కుటుంబమో తామో తేల్చుకుంటామని ఆయన చెప్పారు. ప్రభుత్వంపై తాము పోరాడుతుంటే కవితకు ఏం బాధ అని ప్రశ్నించారు. కవిత ఒక ఎమ్మెల్సీ అయి ఉండి సాటి ఎమ్మెల్సీపై హత్యాయత్నం చేయించారని మల్లన్న మండిపడ్డారు.

# మళ్లీ కూల్చివేతలు బాధితుల ఆందోళన

పూర్తి స్థాయిలో నష్ట అందకుండానే కూల్చివేతలు

మిగతా 4వ పేజీలో..

# యూనివర్సిటీ భూములను కాపాడాలి

## - విద్యార్థి సంఘాల వినతి

**వేద న్యూస్, హన్మకొండ:**




యూనివర్సిటీ భూములను కాపాడాలి కాపాడాలని విద్యార్థి సంఘాల వినతి చేశాయి. కాకతీయ యూనివర్సిటీ కి భవిష్యత్తులో చాలా రకాల కోర్సులు అందుబాటులోకి వస్తాయి వాటికీ అనుగుణంగా భవనాలు, విద్యార్థులకు సరిపడా హాస్టల్స్, నూతన ఆవిష్కరణల కోసం రీసెర్చ్ సెంటర్లు, అధ్యయన కేంద్రాలు చాలా వరకు భూములు అవసరం పడతాయన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణం కోసం యూనివర్సిటీ పాలకమండలి 15 ఎకరాలను కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని భవిష్యత్తు యూనివర్సిటీ అవసరాల దృశ్య రెసిడెన్షియల్ స్కూల్ ని ఇతర ప్రభుత్వ భూములలో నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ డి ఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున,డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఎస్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, ఏఐడీఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ లతోపాటు విద్యార్థి సంఘ నాయకులు ఉప్పుల శివ, రాజు, చెట్టుపల్లి శివ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటం..!

**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో చికెన్ సెంటర్, మటన్ సెంటర్లను తనిఖీ చేసిన వెటర్నరీ అధికారులు లేరు.. మేక,కోడి కోసే ముందు 24 గంటలు అబ్జర్వేషన్ లో పెట్టి ఆరోగ్యంగా ఉంది అని సర్టిఫికెట్ జారీ చేసినప్పుడే దానిని కోసి,వినియోగదారులకు ఇవ్వాలి. కానికి దీనికి విరుద్ధంగా జరుగుతుందని ఆరోపణలు ఉన్నాయి. వెటర్నరీ డాక్టర్ ఉన్నాడా లేక ఎక్కడికైనా వెళ్లాడా, ఉంటే సక్రమ విధులు ఎందుకు నిర్వహించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారస్తులపై చర్యలు తీసుకోనట్లయితే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయడానికి వినియోగదారులు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో వీటిపైన వివరణ వెటర్నరీ డాక్టర్లను కోరితే మేము ఏమి చేయమంటారు దీనిపైన రాజకీయం చేస్తున్నారు అని సమాధానం ఇచ్చిన సందర్భాలు ఉన్నాయి. గ్రామపంచాయతీ సిబ్బంది గతంలో ఫైన్ వేసిన దాఖలాలు కూడా ఉన్నాయి. మరి ఎందుకు ఇప్పుడు నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# శివారులో చిరుత సంచారం..!



**వేద న్యూస్, ఎల్లారెడ్డిపేట :**

ఎల్లారెడ్డిపేట మండలం రాగట్లపల్లి గ్రామ శివారులో చిరుత సంచారం కలకలం రేపుతోంది. గ్రామానికి చెందిన రైతు సురేష్ ఉదయం తన పొలానికి వెళ్లిన సమయంలో చిరుతపులిని చూశాడు. వెంటనే ఈ విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చాడు.విషయాన్ని తెలుసుకున్న గ్రామస్థులు భయాందోళనకు లోనవుతున్నారు. పంటపొలాల్లోకి వెళ్లడంలో రైతులు వెనుకంజ వేస్తున్నారు. సమాచారాన్ని అందుకున్న అటవీశాఖ అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. అధికారులు చిరుత అడుగుజాడలను గుర్తించారు.ఈ సందర్భంగా సెక్షన్ ఆఫీసర్ సఖారం మాట్లాడుతూ, చిరుతపులి కోసం ఎల్లారెడ్డిపేట శివారు

# రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం విడాలి..!

**వేద న్యూస్, తిమ్మాపూర్ :**




తిమ్మాపూర్ మండలంను స్తులాపూర్ గ్రామ రెవిన్యూ పరిధిలోనీ సర్వే నెంబర్:574, 576 లోని 15-17 ఎకరాల భూమిని నిబంధనలకు విరుద్ధంగా షాలిని విద్యా సంస్థ అక్రమ పద్ధతిలో (పివోటి -1977) చట్టానికి విరుద్ధంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న అసైన్డ్ భూమినీ రెగ్యలరైజ్ చేయవద్దని, 2007 లో నీ ఈ భూమిని ప్రభుత్వం స్వాదినం చేసుకున్నది. స్వాదినం చేసుకున్న అసైన్డ్ భూమి చుట్టూరుగా ప్రభుత్వ భూమి అని బోర్డులు,హద్దులు ఏర్పాటు చేయాలనీ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కమిటీ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేయడం జరిగింది.అనంతరం ఏఐఎఫ్ బి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్ మాట్లాడుతూ గత 20 సంత్సరాలుగా షాలిని విద్య సంస్థ యాజమాన్యం అక్రమ పద్ధతిలో ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్ (పివోటి )-1977 చట్టానికి విరుద్ధంగా 15-17 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకుంటే దీని పై అనేక పిర్యాదులు చేస్తున్న అధికారులు మాత్రం పట్టనట్లు ఉండటం సిగ్గుచేటని విమర్శించారు. డబ్బులు ఉన్నవాళ్లు ఏది చేసిన చెల్లుతుందా అని ప్రశ్నించారు. రెవిన్యూ అధికారులకు అన్ని తెల్సిన ఏమి పట్టనట్లు వ్యాహరించడం సరైంది కాదని విమర్శించారు. షాలిని విద్యాసంస్థ అధీనంలో ఉన్న ప్రభుత్వ అసైన్డ్ భూమికి రెవిన్యూ అధికారులు హద్దులు పెట్టాలని డిమాండ్ చేశారు. తిమ్మాపూర్ పోలీసు స్టేషన్ కు ఇచ్చిన భూమిని కూడా షాలిని వద్య సంస్థ కబ్జా చేసి గేట్లు పెట్టుకున్నారని అయిన ఏ అధికారి కూడా సప్పుడు చేయడం లేదని విమర్శించారు. షాలిని విద్య సంస్థ పై అప్పటి తహసీల్దార్ పంపిన రిపోర్టు ఆంధ్రప్రదేశ్ అసైన్డ్ ల్యాండ్ (పివోటి) చట్టాము 1977 లోని అనుబంధం 3:2 క్రమము అట్టి భూమిని ప్రభుత్వ భూమిని ప్రభుత్వంస్వాదినపర్చుకోనైనది తేదీ 2-11-2007లో ఫైల్ నెంబర్ :బి / 293/1/2007 తిమ్మాపూర్ తహసీల్దార్ రెవిన్యూ డివిజనల్ అధికారి కి పంపినారు. జిల్లా కలెక్టర్ కి,రెవిన్యూ డివిజనల్ అధికారి కి పంపిన పేపర్ లో భూమి స్వాదినం చేసుకున్నట్లు ఉన్నది. కానీ ప్రభుత్వ అసైన్డ్ భూమి మాత్రం షాలిని విద్య సంస్థ అధీనంలోనే ఉన్నది. అసైన్డ్ భూమిలో ఎలాంటి నిర్మాణా అనుమతులు లేకుండానే పెద్ద పెద్ద భావనలు నిర్మించారు. కోట్ల రూపాయలు విలువ చేసే భూమి ఒక విద్యాసంస్థ అధీనంలోనే ఉండటం దుర్మార్గం అన్నారు. కావున జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సర్వే నెంబర్:574, 576 లోని 15-17 ఎకరాల భూమికి చుట్టూరుగా ప్రభుత్వ అసైన్డ్ భూమిగా ఇది ప్రభుత్వ భూమిగా బోర్డులు ఏర్పాటు చేయగలరనీ విజ్ఞప్తి చేశారు.

అసైన్డు భూములను ఎవ్వరైనా కనుగొలు చేసిన, కబ్జాలు చేసిన మరియు భూమి బాదలయింపు చేసిన పివోటి చట్టం -1977 ప్రకారం జైలు శిక్షలు వేయాలని, కబ్జా చేసిన భూమిని ప్రభుత్వం స్వాదినం చేసుకోవాలని చట్టం చెప్పుతుంది. అసైన్డు భూములను రిజిస్ట్రేషన్ చేసే అధికారం సబ్ రిజిస్టర్ లకు లేదని హైకోర్టు తీర్పులు ఉన్నాయి. అసైన్డు భూమిని రెగ్యులరైజ్ చేసుకునేందుకు షాలిని విద్యసంస్థ యాజమాన్యం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. కావున ఎట్టి పరిస్థితిల్లో చేయవద్దని జిల్లా కలెక్టర్ ని విజ్ఞప్తి చేయడం జరిగింది. కలెక్టర్ కి పిర్యాదు చేసిన వారిలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కామెర బద్రి నేత, జి. ప్రశాంత్ కుమార్, నాయకులు లచ్చుమయ్య పాల్గొన్నారు.

వేద న్యూస్

మంగళవారం, జూలై 15, 2025

# విద్యార్థులు ఉన్నతంగా చదవాలి

## – ఎస్సై రమేష్ బాబు



**వేద న్యూస్, నెల్లికుదురు :**

విద్యార్థులు ప్రాథమిక స్థాయినించే ఉన్నతంగా చదివి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు అన్నారు. సోమవారం ఇనుగుర్తి మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన భూక్య ప్రభాకర్ నాయక్ పదివేల రూపాయల విలువ గల షూ, టై, బెల్ట్ లను స్థానిక ప్రాథమిక పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై వాటిని ప్రభాకర్ తో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొంత ఊరికి తోచిన సహాయం చేయాలని స్వచ్ఛందంగా ప్రభాకర్ ముందుకు రావడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆయనకు ఎస్సై సూచించారు. ప్రభాకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని పేద పిల్లలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులాగా యూనిఫామ్ తో కనిపించాలనే ఉద్దేశంతో సొంత ఖర్చుతో షూ బెల్ట్ టైలను అందించినట్లు చెప్పారు. హెచ్ఎం కుండె చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలోని పేద పిల్లలకు సహాయం చేసిన ప్రభాకర్ నాయక్, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై రమేష్ బాబు , నెల్లికుదురు ఎంఈఓ రాందాస్, గ్రామ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నాగన బోయిన రాజశేఖర్, పంచాయతీ కార్యదర్శి నరేష్, గ్రామ పెద్దలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# గొర్రెల చోరీ నిందితులను పట్టుకోవాలి

**వేద న్యూస్, బోయినిపల్లి:**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాకలో గొర్రెల చోరీ నిందితులను వెంటనే పట్టుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ డిమాండ్ చేశారు. కొదురుపాక లో సోమవారం బాధిత యాదవులతో మాట్లాడి చోరీ సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక పోలీసులతో మాట్లాడి వెంటనే చోరీకి పాల్పడిన వ్యక్తులను పట్టుకోవాలని కోరారు. కొదురుపాకకు చెందిన పెంజర్ల తిరుపతికి చెందిన 21 గొర్రెలు, మల్యాల బాలయ్య కు చెందిన 10, ఎల్లయ్యకు చెందిన ఏడు గొర్రెలు దొంగలు ఎత్తుకెళ్లారు. దీనిపై పోలీసులు వెంటనే స్పందించి నిందితులను పట్టుకోవాలని యాదవులకు న్యాయం చేయాలని కోరారు. ఆయన వెంట రాష్ట్ర నాయకులు వీరవేణి మల్లేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**

ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ సామాగ్రి ధరల నియంత్రణ పై ఎస్పీ మహేష్ బి గీతే తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ ఇంటి నిర్మాణానికి అవసరమైన స్టీల్, సిమెంట్, కంకర, ఇటుక ధరలు పెరగకుండా నియంత్రించాలని అన్నారు.ఇసుక సమస్య లబ్దిదారులకు రాకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందని అన్నారు.వార్తా పత్రికలో ఇసుక 6 వేలకు అమ్ముతున్నట్లు వార్తలు వస్తున్నాయని, దీని పై మండల స్థాయిలో తహసిల్దార్ లుదృష్టి.సారించాలని,లబ్దిదారుల పై రవాణా ఖర్చు మినహా ఇసుక కొనుగోలు నిమిత్తం ఎటువంటి భారం పడటానికి వీలు లేదని అన్నారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల వద్ద అధిక ధరలకు ఇసుక ఎవరు విక్రయిస్తున్నారో విచారించాలని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇసుక అక్రమ రవాణా జర్గకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రతి మండలంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించి 1500 కంటే ఎక్కువ ట్రాక్టర్ ఇసుక రవాణా కోసం తీసుకుంటే సమాచారం అందించాలని, అటువంటి వారి వారి పై పోలీస్ కేస్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి మోరం ఎంత అవసరం అవుతుందో పక్కా లెక్క లు వేయాలని అన్నారు.



సిరిసిల్ల,వేములవాడ లో మోరం అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు.నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదా రులకు ఇసుక, మోరం కేటాయింపు చేయాలని అన్నారు. మండల అధికారులు సెలవు రోజుల్లో హెడ్ క్వార్టర్ లో అందుబాటులో ఉండాలని , ఏదైనా వ్యక్తిగత పని పై ఉండలేకపోతే ప్రత్యామ్నాయ అధికారి అందుబాటులో ఉంచాలని అన్నారు. రైతులు లబ్దిదారుల ఉంటే వారి ట్రాక్టర్ లను కూడా ఉపయోగించి ఇసుక తీసుకుని వెళ్ళవచ్చని అన్నారు. ఎస్పీ మహేష్ బి గీతే మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇసుక, మోరం తరలింపు అనుమతుల మేరకు మాత్రమే జరగాలని, అనుమతి పత్రాలు లేనిది జర్గడానికి వీలు లేదని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ రవాణా జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా కూడా నోటి మాట తో ఇసుక, మోరం తరలించడానికి వీలు లేదని, సరియైన అనుమతి పత్రాలతో మాత్రమే రవాణా చేయాలని లేనియెడల అట్టి వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, పీడీ హౌసింగ్ శంకర్, జెడ్పీ సి.ఈ.ఓ. వినోద్, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్ లు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైనా చెరువు, కుంటలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి



**వేద న్యూస్, కరీంనగర్ :**

రాష్ట్రంలో చెరువులు, కుంటల లెక్కలు తేల్చాలని, అక్రమణలకు గురికాకుండా వెంటనే హద్దులు నిర్ణయించాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులు విలాసాగరం పృథ్వీరాజ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చాలాచోట్ల చెరువులు, కుంటలు కబ్జాకు గురయ్యాయని,అక్రమణదారులు కొంతమంది రాజకీయ నాయకులు, అధికారుల అండతో నకిలీ పేపర్లు డాక్యుమెంట్లు సృష్టించి పట్టాలు పొందారని, వాటిపై బ్యాంకు లోన్లు,రైతుబంధు, రైతు భరోసా లాంటి ప్రభుత్వ పథకాలను లబ్ధి పొందుతున్నారని ఆయన స్పష్టం చేశారు.ఇలా కనుమరుగైన చెరువు,కుంటల లెక్కలు తీసి సంబంధిత అధికారులను బాధ్యులుగా చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. చెరువులను, కుంటలను రక్షించే బాధ్యత సంబంధిత అధికారులేనని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి చెరువు, కుంటలను గుర్తించి వాటికి హద్దులను నిర్ణయించాలని ఆయన కోరారు. అక్రమణలకు గురైన చెరువు కుంటలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రమంగా పొందిన పట్టాలను రద్దు చేయాలని, వారికి క్షేత్రస్థాయిలో సహకరించిన రెవెన్యూ శాఖ అధికారులపై, ఇరిగేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్ల చంద్రయ్య, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు వడ్డీక అనిల్ రెడ్డి, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రవి గౌడ్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, కరీంనగర్ పట్టణ అధ్యక్షులు హరీష్, జిల్లా అధికార ప్రతినిధి నూనె శ్రీనివాస్, తిమ్మాపూర్ మండల అధ్యక్షులు అభిషేక్, జిల్లా నాయకులు మధుకర్, సామాజిక ఉద్యమకారులు కాట్నపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


# క్యూ న్యూస్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**



మేడ్చల్ జిల్లా మేడిపల్లిలో క్యూ న్యూస్ కార్యాలయం పై దాడి చేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భౌతిక దాడులకు తావులేదన్నారు. జాగృతి అధ్యక్షురాలు కవితపై తీన్మార్ మల్లన్న అలియాస్ నవీన్ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని చెబుతూ కొందరు అందుకు ప్రతీకారంగా క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి చేసి కంప్యూటర్స్ ఫర్నిచర్స్ కిటికీల అద్దాలు ధ్వంసం చేయడం సిబ్బందిపై దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దుండగుల దాడిలో ఎమ్మెల్సీ మల్లన్న చేతికి గాయాలు కావడం జరిగిందని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు ఈ దాడిని తీవ్రంగా ఖండించాలన్నారు. రాష్ట్రంలో బీసీల సమస్యల పైన అనేక ఉద్యమాలు జరుగుతున్న నేపథ్యంలో బీసీ నాయకులపై టార్గెట్ చేసుకొని ఇలాంటి దాడులకు పాల్పడడం వలన బీసీ ఉద్యమాలు మరింత వుధృతమవుతాయన్నారు. ఇటీవల నాగోలు లో అఖిల భారత విద్యార్థి సమాఖ్య కార్యకర్తలు పాలస్థినాపై ఇజ్రాయిల్ అమెరికా దాడులను నిరసిస్తూ శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న వారిపై బీజేవైఎం కార్యకర్తలుదాడి చేయడాన్ని వెంకట్రాములు మరొక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉంటుందని శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై బీజేవైఎం గూండాలు చేసిన దాడిని ప్రతి ఒక్కరూ తీవ్రంగా ఖండించాలని దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు పరిష్కారం




**వేద న్యూస్:రాజన్న సిరిసిల్ల :**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే ఐపీఎస్.తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# శివారులో చిరుత సంచారం..!

నుంచి వెంకటాపూర్ శివారు వరకు గాలింపు చర్యలు ముమ్మరం చేశాం. రైతులు అప్రమత్తంగా ఉండాలి. చిరుతను ఎక్కడైనా గమనించిన వెంటనే అటవీశాఖకు సమాచారం ఇవ్వాలి” అని సూచించారు. చిరుత సంచారంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామస్తులు, ముఖ్యంగా రైతులు భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అటవీశాఖ గాలింపు చర్యలు కొనసాగుతోంది.



# ఘనంగా రైతు రక్షణ సమితి నేత బర్త్ డే



**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికేల కిషన్ రావు జన్మదిన వేడుకలను రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగె భాస్కర్ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కిషన్ రావును శాలువాతో సన్మానించారు. ఆయనకు నేతలు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కిషన్ రావు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, ఉపాధ్యక్షుడు చౌల రామారావు, నడికూడ మండల అధ్యక్షుడు వంకే రాజు, సురబు బాపూరావు, బాసిని బాబురావు, మోడే మోహన్ రావు, నాగుర్ల రాజవీరు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలను మరింత అభివృద్ధి చేస్తాం

## రాష్ట్ర మంత్రి కొండా సురేఖ



**వేద న్యూస్, పరిగి :**

పరిగి పట్టణంలో బోనాల పండుగను పురస్కరించుకొని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని,రాష్ట్ర శ్రేయస్సు కోసం ప్రత్యేకంగా హారతులు సమర్పించారు. అనంతరం పరిగి పట్టణంలోని బహార్ పేట్ ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి,అదేవిధంగా బీసీ కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో మైసమ్మ తల్లి గుడి నిర్మాణానికి కాలనీలో ఎమ్మెల్యే నిధులు రూ.5 లక్షలతో శ్రీ సీతారామాలయ కళ్యాణ మండపం నిర్మాణానికి మంత్రి సురేఖతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ,ఆలయాల అభివృద్ధి కోసం దశలవారీగా కార్యాచరణ చేపడతామని,ఆలయాల సౌందర్య వృద్ధి,సౌకర్యాల పెంపుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఎమ్మెల్యే రామ్ మోహన్ రెడ్డి చొరవతో పరిగి నియోజకవర్గంలోని 8 ఆలయాలకు మొదటి విడతలో రూ.1కోటి 14.50లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం ఆధ్యాత్మిక ప్రాధాన్యతను విస్మరించి, ఆలయాల అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందన్నారు. గ్రామాల్లోని అనేక ఆలయాలు నిర్వహణ లేకుండా నిర్లక్ష్యంగా మిగిలిపోయాయి అన్నారు. రేవంత్ రెడ్డి ప్రజాప్రభుత్వం ఆలయాల పునరుద్ధరణకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల విశ్వాసానికి కేంద్ర బిందువైన ఆలయాలను అభివృద్ధి చేయడం మన బాధ్యత అని తెలిపారు.

# కాలం చెల్లిన మందుల సరఫరా పై విచారణ



**వేద న్యూస్ , జమ్మికుంట:**

జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రి లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ కు చెందిన హరీష్ కావ్య దంపతులు గతంలో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా, వారికి మల్టీ విటమిన్ టాబ్లెట్స్ గైనకాలజిస్ట్ సూచన మేరకు ఫార్మసిస్టు వారికి ఇవ్వ,గా అవి కాలం చెల్లిన టాబ్లెట్లుగా హరీష్ గుర్తించి ఆదివారం ఆసుపత్రి ప్రాంగణముకి వచ్చి సిబ్బందికి తెలిపారని, ఇలాంటి టాబ్లెట్స్ ఇవ్వడం వల్ల రోగి ప్రాణాలకు అలాగే ఆమె కడుపులో ఉన్న పాప ప్రాణాలకు అపాయం జరిగితే ఎవరూ బాధ్యులని నిలదీసినట్లు తెలిపారు. ఆదివారం జరిగిన ఈ ఘటనలో తాను అందుబాటులో లేనని, చొప్పదండిలో నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరంలో పాల్గొన్నానని వెల్లడించారు. దీనిపై సోమవారం ఆస్పత్రిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వారి సమక్షంలోనే బాధితులను ఫార్మసిస్టులను పిలిపించి, ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత ఈ టాబ్లెట్స్ జమ్మికుంట ప్రభుత్వ ఆస్పత్రి లో లేవని, ఈ బ్యాచ్ కి సంబంధించిన టాబ్లెట్స్ మా దగ్గర లేవని స్పష్టం చేశారు. అయినప్పటికీ బాధితులు ఆస్పత్రి సిబ్బంది ఇచ్చారని చెప్పగా, లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే శాఖపరమైన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రోగులను కాపాడాల్సిన బాధ్యత ఆసుపత్రి డాక్టర్లతో పాటు సిబ్బంది కి కూడా ఉండాలని, రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఇక్కడ జరిగిన విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి విచారణ జరిపించి, ఒకవేళ పొరపాటు జరిగితే ఖచ్చితంగా సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

**– నాకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదు..: బాధితుడు తాళ్లపల్లి గణేష్**

మెరుగైన వైద్యం కోసం జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే కాలం చెల్లిన మందులు ఇవ్వడంతో తన భార్య అస్వస్థతకు గురైందని, దీనిపై ఆసుపత్రి సూపర్డెంట్ కు ఫిర్యాదు చేయగా విచారణ చేసి న్యాయం చేస్తానని తెలిపారని గణేష్ పేర్కొన్నారు. తనకు జరిగిన అన్యాయం మరొకరికి జరగకూడదని, ఈ రోజుల్లో ఎంతో మంది దంపతులు పిల్లలు లేక తల్లడిల్లి పోతున్నారని అలాంటిది గర్భిణులు ఆసుపత్రికి వస్తే.. ఇలా కాలం చెల్లిన మందులు ఇవ్వడం వల్ల కుటుంబాలు నష్టపోతాయని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్తానని గణేష్ పేర్కొన్నారు.

# సోలార్ సీసీ కెమెరా అందజేత

## – కాంగ్రెస్ యువనేతకు ఎస్ఐ అభినందన

**వేద న్యూస్, హుజూరాబాద్ ప్రతినిధి:**




వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్.. వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి కోరిక మేరకు సోమవారం సోలార్ సీసీ కెమెరాను అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడు తూ.. కేసుల పరిష్కారా నికి,శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలకంగా వ్యవహరి స్తాయని చెప్పారు. ప్రజా శ్రేయస్సు, సమాజ సేవ లో భాగంగా తమవంతుగా సీసీ కెమెరాను పోలీస్ స్టేషన్‌కు అందజేశానని తెలిపారు. ప్రజలకు రక్షణ కవచాలుగా, మరో వైపున పోలీసులకు నిఘా నేత్రాలు నేర పరిశోధనలో సహకరిస్తాయని వెల్లడించారు. సోలార్ సీసీ కెమెరా అందజేసిన మద్దుల ప్రశాంత్ పటేల్‌కు ఎస్సై ఆవుల తిరుపతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మద్దుల ప్రశాంత్ పటేల్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల :**



ప్రజావాణితో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమ వారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహి ంచి.. ప్రజల నుంచి కలెక్టర్ దరఖా స్తులు స్వీకరించారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 244 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 75, హౌసింగ్ శాఖకు 64, డీఆర్డీఓ కు 32, ఉపాధి కల్పన అధికారికి 15, జిల్లా విద్యాధికారికి 11,ఎస్ డీసీ, జిల్లా పంచాయతీ అధికారికి ఏడు చొప్పున, జిల్లా వ్యవసాయ అధికారికి 6, నీటి పారుదల శాఖకు4,మున్సిపల్ కమిషనర్ సిరిసిల్లకు 3, ఏడీ మైన్స్, జిల్లా వైద్యాధికారి కి రెండు చొప్పున, ఎక్సైజ్ శాఖ, జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా అటవీ శాఖ, మత్స్య శాఖ, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ,మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఏడీ ఎస్ ఎల్ ఆర్, సీపీఓ, ఈడీఎంకు ఒకటి చొప్పున వచ్చాయి. ఆయా అర్జీలు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యావత్ భారత దేశానికే తెలంగాణ రోల్ మోడల్

**వేద న్యూస్, సూర్యాపేట ప్రత్యేక ప్రతినిధి :**



నిరుపేదలకు తెల్ల రేషన్ కార్డుల మంజూరులో యావత్ భారత దేశంలో నే తెలంగాణా రాష్ట్రం రోల్ మోడల్ గా నిలిచిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అర్హులైన వారికి తెల్ల రేషన్ కార్డుల పంపిణీ రాష్ట్ర చరిత్రలోనే చారిత్రాత్మక సందర్భంగా ఆయన అభివర్ణించారు. ఏక కాలంలో 5.61 లక్షల పై చిలుకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేసి రాష్ట్ర జనాభాలో 80శాతం నిరుపేదలకు ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చెస్తున్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణా నిలిచిందని ఆయన తెలిపారు. సోమవారం సూర్యపేట జిల్లా పరిధిలోని తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని తిరుమలగిరి లో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మందుల సామ్యూల్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగిస్తూ అర్హులైన వారందరికీ రేషన్ కార్డులను అందజేస్తామని,కొత్త తెల్ల రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు.

# జోగంపల్లి చలివాగు ప్రాజెక్టు చెరువు నీరు విడుదల

**వేద న్యూస్,శాయంపేట:**



శాయంపేట మండలం జోగంపల్లి చలివాగు ప్రాజెక్టు చెరువు నీటిని దిగువన ఉన్న పంట పొలాలకు సోమవారం నీటిపారుదల శాఖ, ఇతర శాఖల అధికారులు , కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై విడుదల చేశారు. ముందుగా అక్కడ తూము వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి, చెరువులోకి పూలు చల్లారు. అనంతరం తూము గేట్ వాల్వ్ ను తిప్పి కిందికి నీటిని వదిలారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



# మెడికల్ ఏజేన్సీ నిర్వాహకులపై సిబిసిఐడి విచారణ జరిపించాలి

**వేద న్యూస్, కరీంనగర్ :**

కరీంనగర్ జిల్లాలోని మెడికల్ ఏజేన్సీ నిర్వాహకులు సిబిసిఐడి విచారణ జరిపించాలాని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు.అనంతరం ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్లపల్లి యుగేందర్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ జిల్లా అయినా కరీంనగర్ కేంద్రంగా జోరుగా సాగుతున్న మందు బిళ్ళల దందా ను అరికట్టాలని,నకీల మందు బిళ్ళల తయారీ ఫార్మసీ కంపనీయాజమాన్యాల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ తో సన్నిహిత సంబంధాలు ఉండటం మూలంగానే ఫార్మసీ ఏజేన్సీ నిర్వాహకుల మేంటేన్ చేయటం మూలంగానే సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహారించారని ప్రతిఫలంగా నెలకోసారి ముడుపులు ముట్టాయన్నారు ఇదే అదునుగా భావించిన ఫార్మసీ ఏజేన్సీ నిర్వాహకులు నకీలీ ముందు బిళ్ళల దందా కొనసాగించారన్నారు.మందు బిళ్లల ఉత్పత్తులలో నాణ్యత ప్రమాణాలు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే షెడ్యూల్ హెచ్,హెచ్ 1 మందు బిళ్ళలను అమ్మటానికి వీల్లేదన్నారు.దేశంలో ఫార్మా రంగానికి ఉత్తర తెలంగాణ జిల్లా అయిన కీలక కేంద్రంగా గుర్తింపు పొందినా న్నారు సంబంధిత మందుబిళ్ళల తయారికీ ముడి సరుకు రాష్ట్రంలో ఎక్కువ మోత్తంలో ఉండటాన్ని అదునుగా భావించిన ఫార్మసీ కంపెనీ లు తేలంగాణ రాష్ట్రంలో కన్నేసారన్నారు మందు బిళ్ళలు నాణ్యత ప్రమాణాలు పర్యవేక్షణ లోపించటం డ్రగ్ ఇన్స్పెక్టరల నిర్లక్ష్యం మూలంగానే నకీలీ మందుల తయారీ జరుగుతుందాన్నారు. ఈ తతాంగం చాలా యేళ్ళుగా డ్రగ్ ఇన్స్పెక్టర్ ల కనుసన్నల్లో నకీలి మందు బిళ్ళల రాకెట్ జరిగిందన్నారు ఒకవైపు కేంద్ర ప్రభుత్వం మందు బిళ్ళల ధరలు పేంచి సామాన్య మధ్యతరగతి ప్రజలును వైద్యానికి దూరం చేస్తూందన్నారు.ఇకనైన మందు బిళ్ళలు అధికార యాంత్రంగ%శీ%సరైన పర్యవేక్షణ జరుపలాన్నారు. జిల్లా కేంద్రంలో మెడికల్ ఏజేన్సీ నిర్వాహకులపై సిబిసిఐడి విచారణ జరిపించాలన్నారు. లేని యేడల అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు సురేశ్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి

## – మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

**వేద న్యూస్,మెట్ పల్లి ప్రతినిధి:**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం వెంకట్రావు పేట్ శివారులోని సిరి పిల్లల హాస్పటల్ ముందు రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని ఒక వ్యక్తి మృతిచెందగా ఇద్దరికి తీవ్రగాయలు అయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వెంకట్రావు పేటకు చెందిన సిర్లవంఛ రఘువీర్ (25) అనే వ్యక్తి తన స్నేహితుడైనా మెట్ పల్లి రాంనగర్ కు చెందిన బెజ్జరాపు లక్ష్మీ నరేందర్ (26) అనే ఇద్దరు స్నేహితులు పల్సర్ బైక్ పై వెంకట్రావు పేట వెళ్తుండగా ఎదురుగా మరొక ద్విచక్ర వాహనం పై కత్రోజి సంతోష్ (38) అనే వ్యక్తి మెట్ పల్లి వస్తుండగా ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని కింద పడ్డారు. వెంకట్రావు పేట్ వైపు వెనుక నుండి వెళ్తున్న ట్రాక్టర్ బెజ్జారపు లక్ష్మీ నరేందర్ తలపై నుండి వెళ్లడంతో తల నుజ్జు నుజ్జయి అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.పోలీసులకు సమాచారం అందించాడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# కూలీల జీవన స్థితిగతులపై ఆరా

**వేద న్యూస్, డెస్క్ :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎప్పుడూ ప్రభుత్వ కార్యక్రమాల్లో బిజీబిజీగా ఉండే ఆయన తన పర్యటనలో కాసేపు రైతులు, కూలీలతో ముచ్చటించారు. కాన్వాయ్ దిగి పంట పొలాల్లోకి వెళ్లారు. సాగు చేస్తున్న పెసర పంటను సందర్శించి, రైతులతో మాట్లాడారు. పంటల పెంపకం, సాగు పరిస్థితులు, సాగునీటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వరి నాటు కూలీలను కలసి, వారి జీవన స్థితిగతులపై ఆరాతీశారు. మహిళా కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు రోజువారీ వేతనాలు, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పంట స్థితిగతుల పరిశీలనతో పాటు పల్లె జీవన వ్యవస్థపై అవగాహన పెంచుకునే ప్రయత్నం, ఇందిరమ్మ ఇళ్లు, రైతు బంధు, వంటి పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడంమే ముఖ్య లక్ష్యమని ఆయన తెలిపారు.

వేద న్యూస్

మంగళవారం, జులై 15, 2025

# కూల్చివేత పనుల పరిశీలన

**- గోశాల పరిసరాలు నిత్యం శుభ్రంగా ఉండాలి - అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**వేద న్యూస్, వేములవాడ :**

వేములవాడ మున్సిపల్ పరిధిలోని తిప్పాపూర్ లో నిర్మాణాల కూల్చివేత పనులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. తిప్పాపూర్ ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా ఉన్న పలు నిర్మాణాలను అధికారులు సోమవారం ఉదయం కూల్చి వేయిస్తుండగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నిర్వాసితులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. రోడ్డు నిర్మాణంతో భక్తులు, ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని వివరించారు.

**- గోశాలలో ఆకస్మిక తనిఖీ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గోశాలలోని జీవాలు, ఆవరణను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. గోశాల ఆవరణను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. ఇటీవల నియమించిన సిబ్బందికి డ్రెస్ కోడ్ వారి పేర్లతో ఉండాలని సూచించారు. జీవాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సంరక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

**- విద్యార్థులతో పాఠాలు చదివించి..**

తిప్పాపూర్ లోని ప్రాథమిక పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో అన్ని పాఠ్యాంశాలు నిత్యం చదివించాలని, రాయించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో పిల్లల హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు అందిస్తున్న కోడిగుడ్లు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. పిల్లలకు పౌష్టికాహారం అందిస్తూ పాఠాలు బోధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాధాబాయి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ కూల్చివేతలు బాధితుల ఆందోళన

**వేద న్యూస్, వేములవాడ :**







వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ నుండి రాజన్న ఆలయం వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా భవనాల కూల్చివేత పనులు పునఃప్రారం భమయ్యాయి. గత కొద్ది రోజులుగా పనులకు బ్రేక్ ఇచ్చిన అధికారులు పనులను పున:ప్రారంభించారు. ఇందులో భాగంగా సోమవారం వేకువ జామునే తిప్పాపూర్ బస్టాండ్ ఎదురుగా ఉన్న భవనాలు, దుకాణ సముదాయాలు, రేకుల షెడ్డులను జేసిబిల సాయంతో తొలగించారు. ఈ తొలగింపుల అనంతరం అసంపూర్తిగా నిర్మాణమై ఉన్న మూలవాగు రెండో వంతెన పనులు ప్రారంభంకానున్నాయి. అడ్డుకుంటున్న బాధితులు ఇదిలా ఉండగా కూల్చివేతలకు వచ్చిన అధికారులను బాధితులు అడ్డుకుంటున్నారు. తమకు పూర్తి స్థాయిలో నష్ట అందకుండానే కూల్చివేతలను ప్రారంభించారని పరిహారం ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ఈ క్రమంలోనే ఒక బాధితుడు సమీపంలోని భారీ హోర్డింగ్ పైకి ఎక్కి నిరసన తెలిపాడు. కూల్చివేత పనులను నిలిపి వేయాలని డిమాండ్ చేశాడు. అక్కడే ఉన్న పోలీసులు వారికి నచ్చజెప్పి పనులు సాఫీగా సాగేలా చేశారు. మరోవైపు కూల్చివేతల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పట్టణ సీఐ వీరప్రసాద్ ఆధ్వర్యంలో 60మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ బాధితులు తీవ్ర స్థాయిలో ప్రభుత్వాన్ని విమర్శిస్తూ తమ పాపం ఊరికే పోదు అంటూ నిందించడంతో అక్కడే ఉన్న అధికారులకు ఏమి చేయాలో తెలియక సతమతమవుతున్నారు. ఏదిఏమైనాప్పటికీ ఉన్నతాధికారుల ఆదేశాలతో కూల్చివేతలను మాత్రం ఆపేది లేదని కరాకండిగా చెబుతున్నారు.

# సాంకేతిక పరిజ్ఞానం ఉపాధ్యాయులు ఉపయోగించుకోవాలి



**వేద న్యూస్, శాయంపేట:**

జిల్లా విద్యాశాఖ అధికారి హన్మకొండ ఆదేశానుసారం సోమవారం జిల్లా పరిషత్ పెద్దకొడపాక పాఠశాల యందు ప్రాథమికోన్నత స్థాయి గణిత ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నడికూడ ,శాయంపేట, పరకాల మండలాల గణిత ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ సమావేశంలో భాగంగా సులభంగా గణిత బోధన విద్యార్థులకు చేరువయ్యేలా ఏ విధంగా చేయాలి,గత నెలలో నిర్వహించిన బేస్ లైన్ టెస్ట్ ఆధారంగా విద్యార్థుల స్థాయిలను అనుసరించి బోధన ఏ విధంగా చేపట్టాలి. నిజజీవితంలో గణిత భావనల ఉపయోగము, ఉపాధ్యాయులు తరగతి గది బోధనలో భాగంగా అనుసరించిన వ్యూహాలు నిర్వహించాల్సిన టీచింగ్ డైరీ, ఇయర్ ప్లాన్ ,యూనిట్ ప్లాన్ ,పీరియడ్ ప్లాన్ ల గురించి చర్చించడం జరిగింది. బోధనలో సాంకేతిక పరిజ్ఞాన్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఈ సమావేశం లో చర్చించడం జరిగింది. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మాలోత్ సారయ్య నాయక్ మాట్లాడుతూ గణిత భావనలను విద్యార్థులకు సులువుగా పరిచయం చేయాలని, ప్రతి ఒక విద్యార్థి గణితాన్ని తన దైనందిన జీవితంలో అతి సులువుగా ఉపయోగించుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతంగా తయారు చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో 28 మంది గణిత ఉపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్ లైన రఘు, రజినీకాంత్ ,ఉదయ్ , సిఆర్పి వంశీ పాల్గొన్నారు.

# వాటర్ పైప్ లైన్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**వేద న్యూస్, కాజీపేట :**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాజీపేట పట్టణం, 63వ డివిజన్లోని వడ్డెర కాలనీ తిలక్ నగర్ రోడ్డులో సోమవారం 25 లక్షల రూపాయలతో వాటర్ పైప్ లైన్ పనులను 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటినుండి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పది సంవత్సరాల నుండి జరగని అభివృద్ధిని చేసి కాజీపేట రూపు రేఖలే మారుస్తున్నారని అన్నారు. నాయిని రాజేందర్ రెడ్డి కి మా డివిజన్ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూన్నామని, ఇంకా కాజీపేట అభివృద్ధి కోసం మా వెన్నంటి ఉండి అభివృద్ధి చేయాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 63వ డివిజన్ అధ్యక్షులు పోగుల సంతోష్, క్రాంతి, భరత్, మహమ్మద్ షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్(బబ్లు), పోగుల రాకేష్, సయ్యద్ ఆసిఫ్, నర్సింగ్ రావు, శ్రీనివాస్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# డాన్స్ స్పోర్ట్స్ కమిటీ సభ్యులకు ఐ.డి కార్డులు అందజేత






వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :

తెలంగాణ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ ను జిల్లా డాన్సర్లు సద్వినియోగం చేసుకోవాలని సినీ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ అన్నారు. సోమవారం హైదరాబాద్ ఎస్సార్ నగర్ లోని భాను వరల్డ్ స్టూడియోలో గణేష్ మాస్టర్ ను నల్గొండ జిల్లా డాన్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం జిల్లా డాన్స్ స్పోర్ట్స్ కమిటీ సభ్యులకు నల్గొండ జిల్లా డాన్స్ మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాత బోయిన శేఖర్ ఆధ్వర్యంలో ఐడి కార్డులను గణేష్ మాస్టర్ చేతులమీదుగా మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు అల్లుబెల్లి వెంకట్ కు అందజేయడం జరిగింది.అనంతరం గణేష్ మాస్టర్ మాట్లాడుతూ డాన్స్ స్పోర్ట్ అసోసియేషన్ అనేది జిల్లా,రాష్ట్రస్థాయిలోనే కాకుండా దేశంలోనే ఉందని,దీని ద్వారా డ్యాన్సును ప్రొఫెషనల్ గా ఎంచుకున్న వారికి చాలా అవకాశాలు కల్పిస్తుందని వారన్నారు.అనంతరం గణేష్ మాస్టర్ ని నల్గొండ జిల్లా కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా సెక్రెటరీ కలకొండ రాము,జిల్లా ట్రెజరి వీరు, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షులు అలుగుబెల్లి వెంకట్,ఏడు కొండలు, హనుమంతు,రాహుల్,శివ తదితరులు పాల్గొన్నారు.

# గట్టును తొలగించండి..

**వేద న్యూస్,మిర్యాలగూడ ప్రతినిధి :**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ కి మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా కమిటీ సభ్యుడు ఖమ్మంపాటీ శంకర్ మాట్లాడుతూ మిర్యాలగూడ మండలంలో అవంతిపురం గ్రామంలో గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గట్టు ఉండడం వల్ల విషపూరితమైన పాములు తేళ్లు సంచరిస్తూ విద్యార్థినిలు భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. రెండు రోజుల క్రితం విషపూరితమైన పాము పాఠశాలలో చొరబడి విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. గట్టు ఉండటం వల్ల గిరిజన విద్యార్థులు ఆడుకోవడానికి ఆట స్థలం లేక మానసిక శారీరిక దృఢత్వాన్ని కోల్పోగలుగుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన బాలికల పాఠశాలలో పురుష ఉపాధ్యాయుడు ఉండడం వల్ల విద్యార్థినిలు ఇబ్బందికి గురవుతున్నారు కావున జిల్లా కలెక్టర్ గిరిజన విద్యార్థుల పట్ల శ్రద్ధతో ఆశ్రమ పాఠశాల పరిధిలో ఉన్న గట్టును తొలగించి మహిళా విద్యాసంస్థలో పురుష ఉపాధ్యాయుని కాకుండా మహిళా ఉపాధ్యాయురాలను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్,తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుర్ర సైదా నాయక్,జిల్లా సహాయ కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

# తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్

**వేద న్యూస్, డెస్క్:**

తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు కొలీజియం సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు. కాగా, ఇంతకు ముందు త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ పనిచేశారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. ఇదిలా ఉండగా, అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. అనంతరం 1990 నుంచి 2000 వరకూ ఉత్తర్ ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తర్వాత 2001లో జార?ండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార?ండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకూ జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి సాధించారు. కాగా, తాజాగా తెలంగాణ హైకోర్టు సీజేగా నియమితులయ్యారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073